*గూడూరు మంత్రికి త్రాగుబోతులపై ప్రేమ!*

# మందు ఖుషీకి ఆటంకం కల్పిస్తే బదలీ శిక్ష ఖాయం!

గూడూరు ప్రొహిబిషన్ సర్కిల్ ఇన్స్‌పెక్టర్ సి.హెచ్.ఎం. కొండయ్యను హఠాత్తుగా బదిలీ చేశారు. అక్రమ మద్యం వ్యాపారుల పని పట్టడంలో కొండయ్య చాలా కరకుగా వ్యవహరించే వారు. అయితే ఇటీవల గూడూరులో జరిగిన దసరా ఉత్సవాల సందర్భంగా మంత్రి దుర్గాప్రసాద్ పేరున బుక్‌చేసిన అతిధి గృహంలో కొందరు తెలుగు తమ్ముళ్లు మందు సేవిస్తున్న సమయంలో ఆయన అతిధి గృహాన్ని తనిఖీ చేయడంతోనాయకులు గోడ దూకి పరారయ్యారు. దానితో వారాయనపై ఆగ్రహించి హైదరాబాదులో వున్న మంత్రికి ఈ విషయంతెలియజేసి పట్టుపట్టి మరీ బదిలీ చేయించినట్లు తెలిసింది.

కొత్తగా సి.ఐ బాధ్యతలు స్వీకరించిన సి.అంకయ్య వచ్చీ రాగానే చిల్లకూరు మండలం ఏరూరు గ్రామంలో దాడి చేసి 50లీటర్ల నాటు సారా స్వాధీనం చేసుకొన్నారు. దీనికి బాధ్యులుగా అరెస్ట్ చేసిన వారిలోనూ మంత్రి అనుచరులున్నారు. వెంటనే మంత్రి సిఐని గెస్టుహౌస్‌కు పిలిపించి, మందలించారట! మంత్రి దుర్గాప్రసాద్‌కు త్రాగుబోతులపై అరపపాని ప్రేమ వున్నట్లుంది. తన అనుచరులు త్రాగి తందనాలాడినా తాగుబోతులకు సారాయి సరఫరా చేసినా చూసి చూడనట్లు వెళ్ళమని అధికార్లకు హుకుం జారీ చేశారట ఆయన. ఆ మాటను ధిక్కరించి మందు ఖుషీకి ఆటంకాలు కల్పిస్తే బదిలీ శిక్ష ఖాయమై పోతున్నది. అందుకని ఎక్సైజ్ అధికారులు కళ్ళు మూసేసి తిరుగు తున్నారు; మందు బాబులు బరితెగించి వ్యవహరిస్తున్నారు. మంత్రి గారి డ్యూటీ- మందు ప్రియులను సంతోష పెట్టడమేనా? సిగ్గు! సిగ్గు!

**తెలుగు నేతలు మరీ బరితెగించి వ్యవహరి స్తున్నారు!**

## 'ఉదయగిరికి ఎన్నడెరుగని నష్టం'

ఒంగోలు మాజీ పార్లమెంటు సభ్యుడు మేకపాటి రాజమోహన్‌రెడ్డి, ఉదయగిరి శాసనసభ్యుడు కంభం విజయరామిరెడ్డి 27, 28తేదీల్లో నియోజకవర్గంలో విస్తృతంగా పర్యటించారు. ఇప్పటికీ రవాణా సౌకర్యం ఏర్పడని గ్రామాలకు ట్రాక్టర్‌లోను, మరికొన్నిచోట్లకు కాలినడకన వెళ్లి బాధితులను పరామర్శించారు. మెట్ట ప్రాంతమైన ఉదయగిరి -చరిత్రలో ఎన్నడెరుగని రీతిలో నష్టపోయిందని, కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఇక్కడి ప్రజలను ఆదుకోవాలని వారు కోరారు. ఉదయగిరి, సీతారాం పురం, వరికుంటపాడు మండలాల్లో 100 చెరువులకు గండ్లు పడ్డాయని, నక్కలగండి జలాశయం ఎందుకూ పనికి రాకుండా పోయిందని అద్దరు నాయకులు విలేకరులకు చెప్పారు. గండిపాళెం ప్రవాహం వల్ల కొట్టాలపల్లి, మిట్టపల్లి, గడ్డంవారిపల్లి, మిట్టవారిపల్లి గ్రామాలు ముంపుకు గురయ్యాయని, ఉదయగిరి పెద్ద చెరువుకు గండి పడటంతో మాసాయిపేట గ్రామం స్మశానంగా మారిందన్నారు. ప్రాధమిక అంచనాల్లో 25కోట్లు నష్టపోయినట్లు చెబుతున్నారని, కాని ఇంకా అధిక నష్టం జరిగి వుంటుందని నాయకులు అభిప్రాయపడ్డారు.

## ఎన్యూమరేషన్‌లో పొరపాట్లు

అనంతసాగరంలో ఇటీవల కురిసిన భారీవర్షాలకు వాస్తవంగా కూలిపోయిన ఇళ్లకు నష్టపరిహారం అందించకుండా, పాలక పక్షం పార్టీ నాయకులు చెప్పినట్లు ఎన్యూమరేషన్ పూర్తి చేసినట్లు విమర్శలు రేగాయి. కచదేవరాయ పల్లిలో పడిపోయిన ఇళ్లకు కాకుండా తెలుగుదేశం పార్టీ నాయకులు

## జిల్లాలో 106కోట్ల నష్టం!

వరదలు, భారీ వర్షాల వల్ల జిల్లాలో 106కోట్ల 92లక్షల రూపాయల నష్టం సంభవించినట్లు జిలా

కొరవ 6 పేజీలో



డాక్టర్ పూండ్ల శ్రీనివాసులు రెడ్డి కుమార్తె షాలిని; బెంగుళూరు నారపరెడ్డి కోదండరామ రెడ్డి కుమారుడు వినోద్ ఎంఎస్ (యుఎస్ఎ) – వారి వివాహం 24 తేది జరిగింది.

# లక్ష్మయ్య నాయుడి మాయాజూదంలో జిల్లా కాంగ్రెస్ పల్టీ!


ఆత్మకూరు గ్రామీణ విద్యుత్ సహకార సంఘం (రీకో) జిల్లాలో అతిపెద్ద సంస్థ. ప్రస్తుతానికి నష్టాల ఊబిలో నడుస్తుంది. ఈ సంఘం ఎన్నికలు అత్యంత ఆడంబరంగా 27తేది జరిగాయి. ఛైర్మన్‌గా తెలుగు దేశం పార్టీకి చెందిన వి.బి.ఆర్. అనబడే పందిళ్లపల్లి సుబ్బారెడ్డి, కాంగ్రెస్ అభ్యర్థి బుట్టి వెంకటకృష్ణారెడ్డిపై 4,860 ఓట్ల మెజార్టీతో గెలుపొందారు. డైరక్టర్ల విషయమై పోటీ జరిగిన 7సెగ్మెంట్లలో ఒకే ఒక కాంగ్రెస్ అభ్యర్థి - ఎం.వి. సుబ్బరాజు మాత్రమే గెలిచారు - ఆత్మకూరు సెగ్మెంట్‌లో దేగా పెంచలరెడ్డి, రూరల్‌లో గంగా శ్రీనివాసులు నాయుడు, ఎ.ఎస్.పేటలో సిపిఎం అభ్యర్థి బషీర్, కావలి

**ఆత్మకూరు రీకో ఎన్నికల్లో దేశం గెలుపు**

యడవల్లిలో నంది వివేకానందరెడ్డి, రేవూరులో పి.వి.శేషారెడ్డి, కరటంపాడులో బి.జె.పి అభ్యర్థి ఐ. సుబ్బరాజు

కొరవ 6 పేజీలో

## శ్రద్ధాంజలి



మా అభివృద్ధికి కారకులు

## గొట్టిగుండాల బాపిరెడ్డిగారు

25.10.96 తేదిన పరమపదించారు. వారి ఆత్మకు చిరశాంతిని కలుగజేయమని భగవంతుని ప్రార్థిస్తున్నాము.

**ఉత్తరక్రియలు**

6.11.96 తేది బుధవారం పొదలకూరు మండలం, విరువూరు గ్రామంలోని మా స్వగృహమున జరుగును. బంధు మిత్రులు తెలియగోరుతాము.

రమణమ్మ – భార్య

కుమారులు – కోడళ్ళు
గొట్టిగుండాల రమణారెడ్డి
గొట్టిగుండాల రఘునాధరెడ్డి – శ్రీపద్మలత

మనుమలు – మనుమరాండ్రు
కార్తీక్, కళ్యాణ్, సౌమ్య, ప్రతాప్
మరియు సోదరుని కుటుంబ సభ్యులు

కుమార్తెలు – అల్లుళ్ళు
ఏటూరి విజయలక్ష్మి – పరంధామరెడ్డి (USA)
డి. ఇందిర – డా. రామచంద్రారెడ్డి
నెల్లూరు ప్రజావతి – వెంకట రమణారెడ్డి

# నెల్లూరు గుబ్బట్లు

## విమర్శకుడు

### జనార్దనరెడ్డి పాముూరు పర్యటన

మాజీ ముఖ్యమంత్రి, రాష్ట్ర కాంగ్రెస్ నాయకుడు శ్రీ ఎన్. జనార్దన రెడ్డి 27, 28 తేదులలో వరద పర్యటన చేసి వెళ్లారు. సూళ్లూరు పేట, వెంకటగిరి, గూడూరు, నెల్లూరు టౌన్‌లలో వరద బాధిత ప్రాంతాలు, తెగిన చెరువులు, ఇళ్లు మునిగిన కాలనీలు, గండ్లు పడిన కాలువలు సందర్శించారు. లేగుంటపాడు వెళ్లి ఇటీవల మరణించిన జమీన్‌రైతు కవి శివారెడ్డి కుటుంబ సభ్యులను పరామర్శించారు.

ఈ పర్యటన అంతా ఒక ఎత్తు – 28 తేది ఉదయం నుంచి అర్ధరాత్రి వరకు దుత్తలూరు, పాముూరు, కావలి, కందుకూరులలో తిరగడం ఒక్కటే ఒక ఎత్తు. రోడ్డు సరిగా లేదని అధికారులు చెప్పినా; పాముూరుకు వెళ్లే దారిలో కొంత భాగం అడవిలో అతికష్టం మీద ప్రయాణించ వలసి వస్తుందని, ఆ ప్రాంతంలో నక్సలైట్ల ఉనికి దృష్ట్యా అది అంత క్షేమకర ప్రయాణం కాదని పోలీసులు చెప్పినా వినిపించు కోకుండా మోపాడు చెరువు నీళ్లకు పూర్తిగా తుడిచి పెట్టుకొని పోయిన కొత్తపల్లి గ్రామం చూసి వచ్చారు జనార్దన రెడ్డిగారు. దారిలో పలుచోట్ల ఆగి, ప్రజలను పరామర్శించారు. కందుకూరులో మాజీ ఎమ్మెల్యే శ్రీ మహీధర్ రెడ్డి ఆయనకు స్వాగతం చెప్పారు.

దుత్తలూరు, పాముూరు గ్రామాలు కాంగ్రెస్‌కు సంబంధించి మాగుంట వారి సామ్రాజ్యాంతర్భాగాలు. అక్కడ తాము తిరగడం తప్ప, మరొకర్ని పిలవరు వారు. ఎందువల్లనో ఉదయగిరి ప్రాంతం అంత భీకర జల ప్రళయానికి గురైనా ఎమ్పీ శ్రీమతి మాగుంట పార్వతమ్మ గారు అంత ఆసక్తిగా అక్కడ తిరగడం లేదు. జనార్దన రెడ్డి పర్యటనలోనూ ఆమె పాల్గొన లేదు; మాదాల జానకిరాం సైతం ముఖం తప్పించాడు. వీరెవరితో నిమిత్తం లేకుండా జనార్దన రెడ్డిగారు అక్కడి కెందుకు వెళ్లి వచ్చారో; దీని వెనుక దాగివున్న రాజకీయ మర్మమేమిటో ఈ విమర్శకుడి బుర్రకు తట్టడం లేదు; మీకేమైనా తెలిస్తే చెప్పండి!

### కేంద్ర మంత్రి ఎర్రం నాయుడు

కేంద్ర గ్రామీణాభివృద్ధి శాఖ మంత్రి శ్రీ కె. ఎర్రంనాయుడు 30 తేది నెల్లూరు వచ్చారు; నెల్లూరు, ఒంగోలు జిల్లాలలోని వరద బాధిత ప్రాంతాలు తిరిగి వెళ్లారు. దెబ్బతిన్న రోడ్లను ఆర్ అండ్ బి అధికార్లు బ్రహ్మాండంగా రిపేరు చేశారని మెచ్చుకొని వెళ్లారాయన. ఏమి చూసి ఆయన బ్రహ్మాండం అని అబ్బుర పడ్డారో తెలియదు.

### మంత్రులు

రాష్ట్ర పంచాయితీ రాజ్ మంత్రి శ్రీ కె. విద్యాధర రావు 30 తేది నెల్లూరు వచ్చి, వరద ప్రాంతాలలో తిరిగి, 31 తేది బద్వేలు వెళ్లారు. వ్యవసాయ మంత్రి శ్రీ ఎస్‌వి సుబ్బా రెడ్డి కూడా ఇదే కార్యక్రమం ప్రకారం వచ్చి వెళ్లారు. ఇద్దరు మంత్రులదీ ఒకటే కార్యక్రమం.

* * *

జిల్లా మంత్రి శ్రీ టి. రమేష్ రెడ్డి ఇక్కడే వుండి వరద ప్రాంతాలలో తిరుగు తున్నారు.

### కొత్త భవనంలోకి కూరగాయల మార్కెట్

ఎట్టకేలకు, చిట్ట చివరకు చిన్న బజారు కూరగాయల మార్కెట్‌ను మద్రాసు బస్టాండు దగ్గర కొత్తగా కట్టిన భవనం లోకి మార్చారు. 30 తేది రాత్రి మార్కెటింగ్ మంత్రి శ్రీ టి. రమేష్ రెడ్డి లాంఛనంగా మార్కెట్‌లో అమ్మకాలు ప్రారంభించారు.

ఈ భవనం కట్టి మూడేళ్లయ్యింది. జనార్దన రెడ్డి ముఖ్యమంత్రిగా వున్నప్పుడు, అప్పటి ఎమ్మెల్యే జెకె రెడ్డి పట్టుదలతో మొదలైన భవన సముదాయమిది. నిర్మాణమూ అప్పుడే పూర్తయ్యింది. కాని జెకె రెడ్డి జాప్యం వల్ల ప్రారంభోత్సవం వాయిదా పడుతూ వచ్చింది. ఆ అదృష్టం రమేష్ రెడ్డికి లభించింది. పాత మార్కెట్‌ను 1960లో స్వర్గీయ ఎసి సుబ్బారెడ్డి కట్టించారు. అప్పటి జనాభాకు అది సరిపోయింది. కాని పదేళ్లలో టౌన్ జనాభా రెట్టింపు కావడంతో మార్కెట్ ఇరుకై పోయింది. అప్పటి నుంచి మార్పు కోసం ప్రయత్నమే. ఇది ఇన్నాళ్లకు సాధ్య పడింది.

మార్కెట్ స్థలం మారినా, ఆ కుళ్లు రాజకీయాలు, తూకాల మోసాలు, రౌడీయిజాలు మారినట్లు లేదు.

### వరద బాధితులకు రత్నం విరాళం

వరద బాధితుల సహాయం కోసం రత్నం కోచింగ్ సెంటర్ అధినేత శ్రీ కెవి రత్నం లక్ష రూపాయల విరాళం ప్రకటించారు. 26 తేది ఉదయం కలెక్టర్ డాక్టర్ సాంబశివ రావు గారికి ఈ మొత్తానికి చెక్కు అందించారు.

రత్నంగారు సమాజ సేవాభిలాషి. ఇటువంటి విపత్తులు వచ్చినప్పుడు ఎవరూ అడగ కుండానే దాతృత్వంతో ముందుకు వచ్చే ఉదారులాయన. గతంలో లాతూరు భూకంపం సమయంలో బాధితులకు లక్షరూపాయల విరాళం పంపించారు. ఇప్పటి విరాళంతో పాటు, వరదలలో అన్నలను కోల్పోయి, అనాథ అయిన ఒక పిల్లవాణ్ని దత్తత తీసుకొని, ఇంటర్మీడియట్ వరకు విద్యాబోధన జరిపిస్తానని కూడా వాగ్దానం చేశారాయన. అటువంటి అనాథను ఎంపిక చేసి పంపమని ముఖ్యమంత్రిని కోరారాయన.

రత్నం గారికి మా అభినందనలు.

### రాష్ట్రపతికి ఆల్మట్టి నివేదన

ఆల్మట్టి ప్రాజెక్టు నిర్మాణం వల్ల ఆంధ్ర రైతాంగానికి జరిగే అన్యాయాన్ని రాష్ట్రపతికి నివేదించాలని శ్రీ కోటంరెడ్డి శ్రీధరరెడ్డి ప్రయత్నిస్తున్నారు. ఇందు కోసం జిల్లాలో లక్ష మంది నుంచి సంతకాలు సేకరించారు. ఈ సంతకాల కాగితాలను తీసుకు వెళ్లి, హైదరాబాదులో వున్న రాష్ట్రపతికి సమర్పిస్తారు.

ఆల్మట్టి ఆందోళన శ్రీధర్ రెడ్డి ప్రత్యేక పోరాటాంశంగా మారిపోయింది. తతిమా కాంగ్రెస్ వాదులు చేయలేని పని ఆ యువకుడైనా చేస్తున్నందుకు అభినందిద్దాం!

### లాయర్ల సమావేశం

నెల్లూరులో ఆలిండియా లాయర్స్ యునియన్ జిల్లా సర్వసభ్య సమావేశం జరిపించ బోతున్నారు. 3 తేది ఇందిరా భవన్‌లో జరిగే ఈ సదస్సును హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ రమేష్ మాధవ్ బాపట్ అధ్యక్షత వహిస్తారు.

ఇదికాక త్వరలో ఇదే యూనియన్ తరపున నెల్లూరులోనే రాష్ట్రస్థాయి సదస్సు నిర్వహించ బోతున్నారు. సుప్రీం కోర్టు సీనియర్ అడ్వకేట్‌లు, ప్రసిద్ధ న్యాయ కోవిదులు ఈ సదస్సుకు హాజరౌతారు. హైకోర్టు ప్రధాన న్యాయమూర్తి శ్రీ ప్రభాశంకర్ మిశ్రా; కలకత్తా న్యాయవాది, పశ్చిమ బెంగాల్ అసెంబ్లీ స్పీకర్ శ్రీ హలీం తదితర ప్రసిద్ధులు వస్తారు.

స్వతంత్ర్య న్యాయ వ్యవస్థ, న్యాయమూర్తుల ఎంపికకు స్వతంత్ర వ్యవస్థ, జుడిషియల్ అకౌంటబిలిటీ తదితర అంశాలపై ఇంటలెక్చువల్ చర్చలు జరిపించాలన్నది సదస్సు నిర్వాహకుడు శ్రీ బివి రమణా రెడ్డి సంకల్పం.

నెల్లూరు జిల్లాలో 650 మంది న్యాయవాదులు వున్నారట. విఆర్ లా కాలేజి పుణ్యమా అని న్యాయవాదుల ఉత్పత్తికి ఫ్యామిలీ ప్లానింగ్ వున్నట్లు

కొరవ 6 పేజీలో

### జనవాణి

3 వ పేజీ కొరవ

అల్లాడి పోయారు. వస్త్ర వ్యాపారులు ఉదారత చూపబట్టి ఆకలి చావులు తప్పి పోయాయి. ఇంతకు ముందుకలెక్టర్లు సుజాతారావు, జన్నత్ హుసేన్, రాజా, సాంబశివరావు, సతీష్‌చంద్రల వలె అంకిత భావంతో పనిచేసే అధికారులు జిల్లాలో కరువయ్యారు. అధికార గణంపై నియంత్రణ లేక పోవడం వల్ల పునరావాస సహాయక కార్యక్రమాలు విఫలమై పోయాయి.

కావలి వి.ఎస్.శాస్త్రి


ఇల్లు బాడుగకు

నెల్లూరు, జేమ్స్ గార్డన్, గ్రీన్ బెల్టులోని, మా నివాస గృహంలోని, క్రింది భాగం అద్దెకు ఇవ్వబడును

పి.సి. రెడ్డి

ఫోన్ 26491



సంస్మరణ



ఆరుగుంట దశరథరామరెడ్డి గారు

పరమపదించి 3.11.1996 తేదికి ఐదు సంవత్సరాలు గడిచింది.

సుఖదుఃఖాలను
సమభావంతో
భగవత్ నిర్దేశితంగా
స్వీకరించి, సంతోషంగా
మనుగడ సాగించాలనే
మీ జీవితాదర్శం
మాకు ఆదర్శం కావాలి
ఆశీర్వదించండి!
దీవించండి!!

సంస్మరిస్తూ
కుటుంబ సభ్యులు

# SRIVEN
COMPUTERS
POGATHOTA, NELLORE, PH: 24506, 25040

*Hurry Up ... Hurry Up*

## GOOD NEWS

*Now No Need to Rub your Eyes or Pull your Hairs*



FULL MULTI MEDIA

## Pay Monthly Rs. 1,499/-

**and own SCL 5X86 Computer**

**133 MHz -- 4 MB -- 630 MB PCL**
**SVGA Mono -- 1.44 MB FDD**

* No Security Required.
* Down Payment Rs.9,999/- only.
* 12 Equal Instalments.
* Offer valid upto 30th Nov. '96 only.

BPL PHONES — PUSH BUTTON TELEPHONES, CORDLESS TELEPHONES

WIPRO Acer — Local Touch Global Brand — COMPUTERS, PRINTERS

RPG RICOH / KUSUM — COPIERS, FAX, ELECTRONIC BOARDS, UPS System, Stabilizers

Ruchi Telcom

Conference PCO Equipment — EPABX System, Voice Mail System

OPD — PCO Billing Machines



Extended Range of Communication 2 – 4 KMs Cordless Telephones

* VHF MOTOROLA EQUIPMENT
* Hi-COM YEASUA HAM RADIOS

**OFFER VALID FOR**
*EDUCATIONAL INSTITUTIONS, PROFESSIONALS, DOCTORS, LAWYERS and ENGINEERS*

## వామ్మో! ఎన్ని స్కాములో

కళలు 64 అంటారు. అందులో దొంగతనం కూడా వొకటి. ఆ చోర విద్యలో చెరిసగం కుంభకోణాలే కదా! వాటినే ఇంగ్లీషులో 'స్కాములు' అంటున్నారు. రోజుకొక స్కామ్ పుట్టుకొస్తున్న ఈ రోజుల్లో వీటి సంఖ్య ఎంతకు చేరిందో తెలుసు కోవాలని వుందా? ప్రస్తుతం సి.బి.ఐ వద్ద రిజిస్టర్ అయి దర్యాప్తులో వున్న స్కాముల సంఖ్య 69అని లోకసభలో ఇటీవల అధికారికంగా ప్రకటించారు!

1997 జనవరిలో జరగబోవు ... తెలుగు చిత్రం ఒక్కటి కూడా లేదు. మళయాళ చిత్రాలు 3, కన్నడ చిత్రాలు 2 వున్నాయి-

చెయ్యెత్తి జైకొట్టు తెలుగు సిన్మాకి!

### సివిల్ కోడ్‌కి ససేమిరా!

మైనారిటీ వర్గాల పర్సనల్ చట్టాలలో కేంద్ర ప్రభుత్వం తనకు తానుగా ఏ జోక్యం కల్పించుకోబోదని సుప్రీం కోర్టు ముందు కేంద్ర న్యాయశాఖ ప్రతినిధి ఖరాఖండిగా చెప్పారు. ఉమ్మడి సివిల్ చట్టం తీసుకవస్తే అది పర్సనల్‌లాకు విఘాతం అని ఆ ప్రతినిధి పేర్కొన్నారు.

## సమ్మె ఖరీదు వెయ్యి కోట్లు!

ఇటీవల దేశ వ్యాప్తంగా వారం రోజుల పాటు పోస్టల్ సమ్మె కారణంగా జరిగిన నష్టం 20 కోట్ల నుంచి 24వరకు వుంటుందని కేంద్ర కమ్యూనికేషన్ల శాఖ వెల్లడించింది. ఈ శాఖ అంచనా మేరకు 1.32కోట్ల వస్తువులు, ఒక లక్ష తపాలా సంచులు క్లియరెన్స్ కోసం గుట్టలు గుట్టలుగా పడివున్నాయి. వాటిని మ్యాటెంట్లను తదితర తాత్కాలిక సిబ్బంది సహాయంతో వీటిని బట్వాడా చేయమన్నట్లు ఆ శాఖ ప్రతినిధి వెల్లడించారు.

### డెంగ్యూ జ్వరంపై ఢిల్లీ హైకోర్టు 'ఇంజక్షన్'

దేశ రాజధాని ఢిల్లీలో ప్రాణాంతకమైన వైరస్ జ్వరం డెంగ్యూ భయోత్పాతాన్ని కలిగిస్తున్నది. ఇప్పటి వరకు 200 మందికి పైగా ఈ వ్యాధితో మరణించి వుంటారని ఒక అంచనా కానీ దీనిపై ఖచ్చితమైన సమాచారం హాస్పిటల్స్ నుంచి అందడం లేదు. దీనిపై ఢిల్లీ హైకోర్టు తీవ్రంగా స్పందిస్తూ డెంగు జ్వర బాధితుల ఖచ్చితమైన సమాచారాన్ని అందించని పక్షంలో హాస్పిటల్స్, నర్సింగ్ హోముల లైసెన్సులను రద్దు చేయవలసిందిగా ఢిల్లీ కార్పొరేషన్‌కు ఆదేశాలు ఇచ్చింది.

# నేటి భారతం

## సతీష్‌శర్మ కన్పించడం లేదు!

జార్ఖండ్ ముక్తి మోర్చా ఎం.పి.లకు ముడుపుల చెల్లింపుల కేసులోని ఆరుగురు నిందితులలో ఒకరు కేంద్ర మాజీ పెట్రోలియం మంత్రి శ్రీ సతీష్ శర్మ మిగతా అయిదుగురు సర్వశ్రీ పి.వి. నరసింహారావు, ఆర్.కె. ధావన్, వి.సి. శుక్లా, అజిత్‌సింగ్, బూటాసింగ్, భజన్‌లాల్ - వీరంతా సి.బి.ఐ కనుసన్నల్లో మెలగుతూ వుంటే సతీష్ శర్మ మాత్రం హఠాత్తుగా వారికి కనిపించడం మానేశారు. అలాగని శ్రీమాన్ శర్మగారు సి.బి.ఐ కంట్లో కారం చల్లి కాలికి బుద్ధి చెప్పారేమో అనుకోవద్దు. ఆయనగారు సి.బి.ఐ అధికారుల అనుమతితోనే అక్టోబర్ 12వతేదిన సతీ సమేతంగా స్లోవేనియా పర్యటనకు వెళ్ళారు. పాపం! ఆయన అప్పట్నుంచి దిగిరాను దిగిరాను దివి నుంచి భువికి అంటూ అక్కడే వుండిపోయారు. 'శర్మాజీ! మీరెక్కడున్నా వెంటనే తిరిగి రండి ఇక్కడ మీ కోసం బెంగ పెట్టుకొన్నాం' అని సి.బి.ఐ. దిగులు పడుతున్నది. శర్మగారు తిరిగి వస్తే - చేసిన తప్పుల్ని క్షమిస్తుందా సి.బి.ఐ?

### సర్దార్ పటేల్ జన్మస్థలంలో దేవగౌడ!

సర్దార్ పటేల్ శతజయంతి ఉత్సవాల సందర్భంగా అక్టోబర్ 30తేది గురువారం ప్రధాని దేవగౌడ పటేల్ స్వగ్రామమైన కరంసద్ (గుజరాత్)ను సందర్శించారు. ఆ గ్రామాన్ని సందర్శించిన తొలి ప్రధాని దేవగౌడ కావడం ఒక వొసేపం.

## అడ్రస్‌లేని తెలుగు సినిమ

తిరువనంతపురంలో అంతర్జాతీయ ఫిలిం ఫెస్టివల్ జరగనుంది. దీని కోసం ఎంపికైన 4 భారతీయ భాషా చిత్రాలలో

### గుప్త గారికి పులుపు చావ లేదు!

దేవగౌడ ప్రభుత్వంలోని సి.పి.ఐ. కురు వృద్ధుడు, కేంద్ర హోమ్ మంత్రి శ్రీ ఇంద్రజిత్ గుప్తా పదిరోజుల పాటు రష్యా, బల్గేరియా దేశాలలో పర్యటనకు అక్టోబర్ 30న బయలుదేరి వెళ్ళారు. ఈ పర్యటనలో ఆయన అక్కడి మాజీ కమ్యూనిస్టు నేతలను కలుసు కొంటారట? చింత చచ్చినా పులుసు చావదు గదా!

### నాగాలాండ్ కొత్త గవర్నర్

పంజాబ్ పోలీస్ డైరెక్టర్ జనరల్ శ్రీ ఓం ప్రకాష్ శర్మ నాగాలాండ్ నూతన గవర్నర్‌గా నియమితు లయ్యారు. ప్రస్తుతం నాగాలాండ్ గవర్నర్‌గా వున్న శ్రీ ఓ.ఎన్. శ్రీవాత్సవ మణిపూర్ గవర్నర్‌గా నియమించ బడినారు.

## తిరుపతికి విమానం

కారణాంతరాల వల్ల 8 సంవత్సరాల క్రిందట రద్దయిన విమాన సర్వీసులను అక్టోబర్ 30తేది నుంచి పునరుద్ధరించారు. మద్రాసు - తిరుపతి - హైదరాబాద్‌కి 119సీట్లుగల ఒక బోయింగ్ సర్వీసును వారానికి రెండు సార్లు బుధ, శుక్రవారాలలో ప్రస్తుతం నడుపుతారట!


## గెల్చుకోండి బంగారం... ఎసిఎన్ గోల్డ్ కూపన్ ద్వారా...

ఈ క్రింద కూపన్‌పై మీ అడ్రసు క్లియర్‌గా వ్రాసి ఈ కూపను పోస్టు బాక్స్ నెం. 53, నెల్లూరు – 1కి పోస్టు చేయండి లేదా క్రింద పేర్కొన్న ప్రదేశాలలోని గోల్డ్ బాక్స్‌లలో వేయండి.

మొదటి బహుమతి:- 10 గ్రాముల బంగారు గొలుసు
కన్సొలేషన్ బహుమతులు:- రూ.2000/-లు విలువ కల్గిన రెండు రీఛార్జిబుల్ లైట్లు
పై బహుమతులు ప్రతి నెలా గెల్చుకోవచ్చు.

**DROP THIS COUPON IN ACN GOLD BOX**

| | |
|---|---|
| Operator Name | MONTH: నవంబరు |
| | YEAR: 1996 |
| NAME | |
| ADDRESS: | |
| Phone: | |
| AMOUNT Rs. | |
| OPERATOR RECEIPT NO. | |
| Signature | |

ఈ క్రింది ప్రదేశాలలో ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన ఎసిఎన్ గోల్డ్ బాక్స్‌లలోనూ పై కూపన్ వెయవచ్చు.

- ఎసిఎన్ ఆఫీసు, మూన్‌ల్యాండ్ అపార్ట్‌మెంట్సు రమాకాంత్ లాడ్జి వెనుక, నెల్లూరు
- పూజ సామాను అంగడి, శ్రీరాజరాజేశ్వరి దేవాలయం, దర్గామిట్ట, నెల్లూరు
- న్యూ క్లాసిక్ ఫుట్‌వేర్, విజయమహల్ సెంటర్, నెల్లూరు
- వెంకటరమణ ఎలక్ట్రికల్స్, వినాయక హాలు ప్రక్కన, నెల్లూరు

## A Golden Finale to the Goregeous Parade

స్త్రీల అందాన్ని పెంచే ఆభరణాలు,
ముక్కుకు ముక్కెర, చెవులకు జూకాలు,
కాళ్ళకు పట్టీలు, మెడలో చంద్రహారాలు,
నడుముకు వడ్డాణం, చేతులకు స్వర్ణపు గాజులు
వంటి విభిన్న ఆభరణాల తయారీలో
స్త్రీల మనసును చూరగొన్న ప్రఖ్యాత షోరూం




➤ Shankarlal Jain ➤ Manilal Jain ➤ Narendra Jain

## జైన్ సిల్వర్ ప్యాలెస్

(గోల్డ్, డైమండ్ & జ్యూయలర్స్)
మండపాల వీధి, జైన్ దేవాలయం ప్రక్కన, నెల్లూరు
Ph: 31372, Fax: 31572


గోల్డ్ కూపన్ గెల్చుకో... ...నుంచి కనెక్షన్ ఫీజు వసూలు చేసిన కలెక్షన్ సిబ్బందికి రూ.1,116ల ప్రత్యేక బహుమతి వుటుంది.

# ACN FINANCE

Ground Floor, Moonland Apartments, Behind Ramakanth Lodge
**NELLORE - 524 001, Ph: 31762**

ACN FINANCEలో మీరు పొదుపు చేసిన విలువైన మొత్తాన్ని డిపాజిట్ చేయండి. మీకు 3 లేదా 5 సం.లలో ఆకర్షణీయమైన పెద్దమొత్తంగా మీ పైకం మీకు అందజేయ బడుతుంది. అంతేకాక మీ జీవితానికి, గృహానికి సంబంధించిన ఎన్నో భీమాలు Insurance Company ద్వారా ACN FINANCE మీ తరపున చేస్తుంది. Cash Certificate మరియు Post Dated Cheques ఇవ్వబడుతాయి.

## GROUP - I

1. మీ రూ.10,000/-లు మీకు 5 సం.ల తరువాత రూ.20,000/-లుగా అందజేయ బడుతాయి. ( పైకమును 4 సమాన వాయిదాలలో చెల్లించ వచ్చును).

* మీరు ఐదు సం.ల పాటు మీ Cable Connectionకు ఏమీ పైకం చెల్లించనవసరం లేకుండా, ఉచితంగా 60 కేబుల్ రసీదులున్న పుస్తకం పొందవచ్చు. ప్రతినెల మీ వద్దకు Collection Staff వచ్చి మీకు రావలసిన House Quiz Coupon మరియు Gold Coupon లను ఇచ్చి మీ వద్దనున్న రశీదు పుస్తకంలోని రశీదు తీసుకొని వెళ్తారు.
* ఈ ఐదు సంవత్సరాలు డిపాజిట్ దారునకు 5,00,000/- రూపాయల వరకు ప్రమాద భీమా సౌకర్యము కల్పించ బడుతుంది.
* ఐదు సంవత్సరాల పాటు మీ టి.వి.కి పిక్చర్ ట్యూబ్‌తో సహా ఇన్సూరెన్స్ చేయబడుతుంది.
* రూ.3,000/-లు విలువైన అడ్వర్‌టైజ్‌మెంట్‌లను ఈ ఐదు సం.ల కాలంలో ( సంవత్సరానికి - Rs.600 లెక్కన) ACN ద్వారా ఉపయోగించు కోవచ్చు. వీటిని మీరు మీ పిల్లలకు BIRTHDAY GREETINGS కాని లేదా మీ వ్యాపారానికి సంబంధించి గాని ఉపయోగించు కోవచ్చు.

## GROUP - II

మీ 10,000లు ఐదు సం.లలో 30,000/-లుగా అందజేయ బడుతాయి. ( పైకము 4 సమాన వాయిదాలలో చెల్లించవచ్చును )

* ఈ ఐదు సం.లలో డిపాజిట్ దారునకు రూ.2,00,000/- వరకు Accidental Insurance Insurance Company ద్వారా కల్పించ బడుతుంది.
* రూ.3,000/-లు విలువైన Ads ఈ ఐదు సం.ల కాలంలో ( సం. రూ.600) ACN ద్వారా ఉపయోగించు కోవచ్చు. వీటిని మీరు మీ పిల్లలకు BIRTHDAY GREETINGSకు కాని లేదా వ్యాపారానికి సంబంధించిగాని ఉపయోగించు కోవచ్చు.

## GROUP - III

* మీరు Deposit చేసిన రూ.4,000/- రెట్టింపుగా 3 సం.ల తరువాత అందజేయ బడుతుంది. ( అనగా రూ. 8,000/-లుగా అందజేయ బడుతుంది. )
* రూ. 4,000/-లు 5 సం.లకు రూ.12,000/-లుగా అందజేయ బడుతుంది. (Minimum Deposit -- Rs.4,000/-)

## GROUP - IV

మీరు రూ.4,000/-లు చెల్లించండి; ఐదు సం.లకు మీ Cable Connection Free (except pay channels); రూ. 750/-లు విలువైన Free Ads ACN ద్వారా ఇవ్వవచ్చు. (Get 20% discount in pay channels subscription).

* మీరు ఉచితంగా 60 కేబుల్ రశీదులున్న పుస్తకం పొందవచ్చు. ప్రతినెలా మీ వద్దకు Collection Staff వచ్చి మీకు ఇవ్వవలసిన House Quiz Coupon మరియు Gold Coupon లను ఇచ్చి మీ వద్దనున్న బుక్‌లోని రశీదు తీసుకొని వెళ్తాడు.

మీరు మీ పిల్లలు BIRTHDAY GREETINGSను సం.నకు ఒక దానిని Freeగా ఒక రోజు ACN ద్వారా ఇవ్వవచ్చు 150 per year (Rs.750 in 5 years)

## GROUP - V

సంవత్సరానికి రూ.1,000/-లు చెల్లించండి.

* మీ టి.వి.కి సంబంధించిన పూర్తి Service Contract including Spare Parts మరియు Picture Tube Freeగా చేయబడుతుంది.
* Insurance coverage are not provided by ACN FINANCE. Limitations are applicable as per policies used by the insurance Company.

ఈ క్రింది కూపన్ కత్తిరించి, మీ పేరు, చిరునామా వ్రాసి ఎసిఎన్ కార్యాలయానికి పంపండి. విలువైన వెండి నాణెం గెల్చుకోండి

పేరు :

చిరునామా:

మా చిరునామా
ఎసిఎన్ ఫైనాన్స్
మూన్‌ల్యాండ్ అపార్ట్‌మెంట్స్, రమాకాంత్ లాడ్జి వెనుక,
నెల్లూరు - 524 001



# ఇవి టౌన్ బస్సులు కావు - నరక లోకపు జాగిలాలు!

నెల్లూరు ప్రైవేట్ టౌన్ బస్సులు - మృత్యు శకట నమూనాలు. రోడ్డెక్కి వాటి హారన్ వింటే యముని మహిషపు లోహ గంటలు చెవులో ఖణేల్ మన్నట్లుంటాయి; అవి వెళ్లేటప్పుడు ముందు నుంచి చూస్తే - నరక లోకపు జాగిలాలు గొలుసు త్రెంచుకొని ఉరికి వస్తున్నట్లు కన్పిస్తాయి; అవి బ్రేక్ కొడితే - కనక దుర్గా దేవత సింహం జూలు దులిపి ఆవులించిన తీరులో ప్రక్కన నిలబడిన వారి గుండెలు అదిరి పోతాయి. ఒక్క మాటలో చెప్పాలంటేఅవి మృత్యువుకు మారు రూపాలుగా కన్పిస్తాయి. వాటిలో ఎక్కితే ఒక రకం నరకం - నిలబడి నిలబడి కాళ్ళ నొప్పులు; వెనుక నుంచి కండక్టర్ తోపులు; ముందు నుంచి పైసబరతా వెందుకనే కోర చూపులు; వానవస్తే నీళ్ళన్నీ లోపలే; సీట్లు చూస్తే నల్లుల నివాస కేంద్రాలు; పొడుచుక వచ్చిన చీలలతో ప్యాంట్లు, చీరలకు చిల్లులు; నేటొస్తే చిల్లరకు ప్రాధేయ పడాలి! వాటి ప్రక్కన నడిస్తే వేరొక నరకం - నల్లటి పొగ మబ్బుల్లో మునిగి పోవాలి; చెవులు చిల్లులు పడే హారన్లు వినాలి; అవిపైన బడి త్రొక్కకుండా రోడ్డుకు ఫర్లాంగు దూరం పరుగులు పెట్టాలి; అప్పుడప్పుడు చక్రాల క్రింద రక్తపు మడుగులు, మాంసపు ముద్దలు చూచి తట్టుకొనే గుండె ధైర్యం అరువు తెచ్చుకోవాలి!

వీటిలో ఏ ఒక్కటి చక్కదిద్దే చేవ మన ఆర్టిఓలకు లేదు. కనీసం అన్ని స్టాపింగ్‌లలో సక్రమంగా ఆగి, సరైన వేళలు పాటించే ఒక్క సౌకర్యమైనా నెల్లూరు పౌరులకు కల్పించండయ్యా స్వామీ అని ప్రాధేయ పడినా వారి మనసు కరగడం లేదు. నిబంధన ప్రకారం ఏ బస్సు ఏ స్టేజిలోనూ 3నిముషాలకు మించి నిలుప కూడదు. 35 నిముషాల లోపల గమ్యంచేరాలి. అది నెల్లూరు - కోవూరైనా, వెంకటేశ్వర పురం - వేదాయపాళెం అయినా ఆ సమయం పాటించాలి. అట్లాపాటించమని ఆర్‌టిఒ గారు ఒక కాగితంపై వ్రాసి టౌన్‌బస్ యజమానులకు ఇచ్చారు; వారా కాగితం ముక్కను మరిన్ని ముక్కలు చేసి బస్ కిటికీలోనుంచి విసిరేసి నట్లున్నారు. ఏ బస్సు 60 నిముషాలకు తక్కువగా గమ్యం చేరడం లేదు; ఒక్కొక్కటైతే 80 నిముషాలు పడుతుంది. ఒక్కొక్క స్టాప్‌లో పదిహేను నిముషాలు పడేస్తారు; కొన్ని స్టాప్‌లలో అర నిముషం కూడా ఆపరు. ఎండలో, వానలో, ఉక్కపోతలో, ఊపిరాడని పరిస్థితిలో ఆ డొక్కు బస్సులో అంతంత సేపు కదల కుండా నిలబడి వుండాలంటే ఎంత కష్టమో - ఒక్కసారి ఆర్‌టిఓ గారు అందులో ఎక్కి, ఎక్కిచూస్తే తెలుస్తుంది. లేకుంటే ప్రయాణీకు లందరూ కలిసి, ఆయన్ను, బ్రేక్ ఇన్స్‌పెక్టర్లను ఈ డొక్కు బస్సులలో ఒక రోజంతా అటు, ఇటు త్రిప్పి చూపించడం మంచిదేమో!

అసలు బ్రేక్ ఇన్స్‌పెక్టర్లకు కళ్లు వుండి వాటికి లైసెన్సు లిస్తున్నారా లేక కళ్లు మూసుకొని కాగితాలపై సంతకాలు పెడుతున్నారా అన్నది సందేహం. దాదాపు పది బస్సులు అస్థి పంజరాల వలె తిరుగుతున్నాయి. మునిసిపల్ ఫాగింగ్ మిషన్ వాటి ఇంజన్లలో అమర్చినట్లుంది అవి వదిలే పొగ. ఎప్పుడు ఎక్కడ నడి రోడ్డు మీద మధ్యలో నిలబడి పోతాయో తెలియదు. మొన్నొక రోజు పెన్న బ్రిడ్జి మీద చెడింది ఒక బస్సు. అది బ్రిడ్జికి అడ్డం! ఆరేడు గంటల పాటు ఆ దారిలో ట్రాఫిక్ జామ్ అయ్యి జనం పడిన బాధలు దేవుడికెరుక. ఎస్‌పి గారు స్వయంగా నిలబడి ట్రాఫిక్ క్లియర్ చేయించ వలసి వచ్చింది. అప్పుడొక ఇన్స్‌పెక్టర్ ఆ బస్‌ను కదిలించలేక విసుగు పడిపోయి అంటుండినాడు - దీని బ్రేక్ ఇన్స్‌పెక్టరెవరో పట్టుకొచ్చి ఈ బస్ క్రిందవేసి తొక్కించేయాలని పిస్తున్నదని; ఆ వేళలో ఆ పోలీసు అధికారి అన్నమాట - ప్రతిరోజు జనం కొన్ని వందల సార్లు అంటూనే వుంటారు. కాని అధికారులకు అవి విన్పడవు. విన్పడేటట్లు అనే ధైర్యం మన జనానికి లేదు.

## పతకాలు పొందిన నెల్లూరు పోలీసులు

రాష్ట్రావతరణ దినోత్సవం సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించిన పోలీసు పతకాలను నెల్లూరు జిల్లాలో ముగ్గురు పొందారు. నెల్లూరు స్పెషల్ బ్రాంచ్‌లో సిఐగా పనిచేసి, ప్రస్తుతం లోకాయుక్తలో డిఎస్పీగా పని చేస్తున్న సిహెచ్ వెంకట రెడ్డికి మహోన్నత సేవా పతకాన్ని ముఖ్య మంత్రి స్వయంగా బహూకరించారు. దోపిడీ, దొంగతనాలు అరికట్టే బడి పార్టీకి ఇన్‌చార్జిగా వున్న అల్లూరియుడు ఆర్. నాగేశ్వర రావు, కావలి ఇంటెలిజెన్స్ ఎస్‌ఐ వైజె ప్రభుదాస్‌లకు ఉత్తమ సేవా పతకాలు లభించాయి. వెంకటరెడ్డి ముక్కుసూటి వ్యక్తి. డిఎస్పీ ప్రమోషన్ చాలా లేట్‌గా వచ్చిందాయనకు. పలుమార్లు పేరుమోసిన గ్యాంగుల పనిపట్టి, జైలులో కూర్చోపెట్టిన ఎస్‌ఐ నాగేశ్వర రావుకు లేటుగా కూడా ప్రమోషన్ రాకపోవడం అన్యాయ మనిపిస్తుంది.

## స్వతంత్ర పార్కులో భవనం కట్టే స్వతంత్రం

మొన్నా మధ్య మునిసిపల్ కార్యదర్శి శ్రీ సి. అర్జున రావును నెల్లూరు మునిసిపల్ కౌన్సిలర్లు ఏదో విషయంలో కలిసి నప్పుడు - "మిమ్మల్ని వదిలేస్తే స్వతంత్ర పార్కును కూడా అమ్మేస్తారు" అని వ్యాఖ్యానించాడట. ఆ మాటకు కౌన్సిలర్లు అదే పనిగా నాలుక పీకేసు కొంటుండినారు. వారందరూ కట్ట కట్టుకొని ఒక్కసారి ఆ పార్కులోకి వెళ్లి చూచి వస్తే - ఆయన అంత మాట ఎందుకన్నాడో అర్థమై పోతుంది

పార్కులో, వాచ్‌మెన్ ఇంటికి ఆనుకొని ఒక డాక్టర్ గారు ఏకంగా క్లినిక్ కట్టేశారు. రహస్యం లేదు. దొంగ తనం లేదు; కుత్రంగా పార్కులోనే రాళ్లు, ఇసుక తోలి. తానూ అక్కడే కూర్చుని, వాచ్‌మెన్ చేసే అతిథి మర్యాదలు స్వీకరిస్తూ, నిదానంగా, దివ్యయంగా పార్కు స్థలంలో తన క్లినిక్ కట్టుకొన్నారా వైద్య శిఖామణి.

మునిసిపల్ అధికారులకు, ధర్మనకు, కౌన్సిలర్లకు పెంట మీద స్పృహ అనేది వుంటే - ఇటువంటి దుర్మార్గాలు జరగవు; వారిది దున్నపోతు చర్మమైతే చేసేందేముంది, చేయ గల్గింది ఏదీ లేదు.

**డిస్ట్రిక్టు మునసబు కోర్టు, ఆత్మకూరు**

S.C. No. 22/1995

పినాకిని గ్రామీణ బ్యాంకు Represented by Branch Manager, నందిపాడు ... వాది

కొసినపోగు దేవదానం ... ప్రతివాది

To: కొసినపోగు దేవదానం, s/o దేవదాసు, సాకిన్: నందిపాడు, దుత్తలూరు మండలం, నెల్లూరుజిల్లా

పై నంబరు వాది బ్యాంకు నీమీద రూ.2,912.00 బాకీ నిమిత్తం చేసిన పై నంబరు దావా నీకు నోటీసు నిమిత్తం 6.11.96 తేదికి వాయిదా వేయబడి వున్నది. కనుక నీవు ఆ రోజు పగలు 10.30 గం.లకు పై కోర్టుకు హాజరై నీకు గల ఆక్షేపణలు తెల్పుకో వలెను. లేకున్న సదరు దావా నీ పరోక్షమందు తీర్మానం కాబడును.

కోట శ్రీరాములు
వాది అడ్వకేటు

Spaceage — Spaceage — Spaceage — Spaceage — Spaceage — Spaceage — Spaceage

Spaceage Instrument for Spaceage Executives

Authorised Dealers
MODI XEROX
COPIERS - FAX - PRINTERS

ACCORD
EPABX & INTERCOMS

You Name Anything In
Office Automation
And
Modern Communication ...

We Provide Them Off The Shelf.

POWER GARD
STABILIZERS & EMERGENCY LIGHTS

TATAFONE
CORDLESS & FEATURE PHONES

OUR COMMUNICATION SKILL WILL HELP YOUR BUSINESS GROWTH IN LEAPS AND BOUNDS

Equip With Our State Of The Equipments

MOTOROLA
VHF WIRELESS & PAGERS

Your Business Will Run With
Jet Speed And Real Growth

SPACEAGE
SYSTEMS & SERVICES
S.V.S. Complex, Near Nehru Statue
Nellore – 524 003.
Ph. : 0861-27244 Fax : 28793

## నెల్లూరు ఎమ్మార్వోపై పెద్ద ఫిర్యాదు

నెల్లూరు ఎమ్మార్వోపై పెద్ద ఫిర్యాదు ఒకటి వచ్చింది. పేదర పంపకంలో పది కిలోలని చెప్పి జనం సంచిలో పోసిన బియ్యం – తూకం వేస్తే 7 కిలోలే తూగాయట. ఇది నిజమా? విచారించ చెప్తాం!

## జమీన్‌రైతు పథనం

మొదటి పేజీ తరువ

ప్రాయడం వచ్చు. కాని, జిల్లాలో అన్ని పత్రికల సర్క్యులేషన్ కలిపి 25వేలు కూడా దాటడం లేదు. దీన్ని బట్టి ఎన్ని లక్షల మంది జనం సమాచార లోపంతో జీవిస్తున్నారో అర్థం చేసుకోవచ్చు. ప్రజలు పత్రికను తమంతట తాముగా కొని చదివే అవకాశం లేదు కాబట్టి; పత్రికలే తమంతట తాముగా ప్రజల చేతుల్లోకి వెళ్లడ మొక్కటే మార్గోపాయం. ఆ అభిప్రాయంతోనే ఈ ప్రయోగం సంకల్పించాము.

ముందుగా నెల్లూరు, కోవూరు, గూడూరు, కావలి టౌన్‌లలో ఎసిఎన్ కేబుల్ టివి కనెక్షన్ కల్గిన వారందరికీ జమీన్‌రైతును సరఫరా చేయాలని తలపెడుతున్నాము. ఇది ప్రారంభం మాత్రమే. తర్వాత దశల వారీగా జిల్లాలోని అన్ని ముఖ్య పట్టణాలు, మండల కేంద్రాలు, పెద్ద పల్లెలలోని కేబుల్ టివి చందాదారులకు కూడాపత్రిక సరఫరా జరుగుతుంది.

పత్రికను ఇంటింటికీ చేర్చించడానికి అవసరమైన పంపిణీ యంత్రాంగం ఏర్పడే వరకు ప్రతి నెల మొదటి వారంలో, ఒక సంచిక టిక్కున మాత్రమే విడుదల చేయడం జరుగుతుంది. అందరి చిరునామాలు స్పష్టంగా తెలిసి, పంపకం అలవాటు పడగానే ప్రతి వారం జమీన్‌రైతు ప్రతి ఇంటికి చేరుతుంది.

ఈ ప్రయత్నంలో ఇప్పుడు మీ చేతిలో వున్నది తొలి సంచిక. ఇది కేవలం డమ్మీ మాత్రమే! అంటే నమూనా సంచిక. అందువల్లే తక్కువ పేజీలు, తక్కువ శీర్షికలు వున్నాయి. ఆచరణాత్మక పంపిణీ యంత్రాంగం ఏర్పడిన తర్వాత - మరిన్ని పేజీలతో, మరిన్ని రంగులలో, మరిన్ని శీర్షికలతో మీ ముందుకు వస్తుంది.

జమీన్‌రైతు సాధారణ సంచికకు, ఇది అనుబంధం. జమీన్‌రైతు నెల్లూరు జిల్లా పత్రిక అయినా ప్రపంచ వ్యాప్తంగా పాఠకులు వున్నారు. అమెరికా, జపాన్, ఇంగ్లండ్, సౌత్ ఆఫ్రికా, దుబాయ్‌వంటి దేశాలలో; ఢిల్లీ, మద్రాసు, బొంబాయి, గౌహతి, శ్రీనగర్ వంటి సుదూర నగరాలలోనూ పాఠకులున్నారు. వారందరి సౌకర్యం కోసం జమీన్‌రైతు వారపత్రిక యధావిధిగా ప్రచురితమౌతుంది. ఆ చందాదారులు, ఆ ప్రకటనలు అదే ప్రకారం కొనసాగుతాయి.

ఈ ప్రత్యేక సంచికలో నెల్లూరు టౌన్, జిల్లాలకు సంబంధించిన సమగ్ర సమాచారం ప్రతిబింబింప జేయాలనేది సంకల్పం. రాజకీయాలు, వ్యవసాయం, పరిశ్రమలు, వ్యాపారం, పెండ్లిండ్లు, నేరాలు, పాలనా విశేషాలు, అధికారుల ప్రవర్తన, అవినీతి కథలు, క్రీడలు, వ్యక్తిగత విజయాలు, సాంస్కృతిక కార్యక్రమాలు, విద్య, సాహిత్యం, పిల్లల అభిరుచి, యువకుల మనోభావాలు, గృహిణుల జీవనం,* డాక్టర్ల సలహాలు తదితరాలన్నిటినీ వివిధ శీర్షికల ద్వారా వ్యక్తం చేయడం జరుగుతుంది.

ప్రతి నెల్లూరీయుడూ జమీన్‌రైతు మా పత్రిక అని గర్వంగా చెప్పుకొనే రీతిలో దీన్ని తీర్చిదిద్దాలన్నది మా సంకల్పం. మా వ్యక్తిగత రాజకీయ అభిమానాలు, అభిప్రాయాలు, అనుబంధాలకు ఈ ప్రత్యేక సంచికలో స్థానం కల్పించ బోవడం లేదు; ఈ సంచిక కేవలం ప్రజల అభిప్రాయాలకు దర్పణంగా వుంటుందని వాగ్దానం చేస్తున్నాము. ఈ ప్రయత్నంపై పాఠకులు తమ అభిప్రాయాలు, వ్యాఖ్యలు, సలహాలు, సూచనలు పంపితే వారి అభీష్టాను గుణంగా పత్రికను తీర్చి దిద్దుతామని మనవి చేస్తున్నాము.

తెలుగు జర్నలిజంలో జమీన్‌రైతుకు ఒక విశిష్ట స్థానం వుంది. 66 సంవత్సరాలుగా అవిచ్ఛిన్నంగా ప్రచురితమౌతున్న ఏకైక తెలుగు పత్రిక ఇదే! ఇంత వయస్సు కల్గిన సజీవ తెలుగు పత్రిక మరొకటి లేదు. ఎన్ని ఆటుపోట్లు ఎదురైనా, ఎన్ని వ్యాపార పర ఒత్తిడులు భయపెట్టినా, దినపత్రికలు స్థానిక స్థాయికి దిగివచ్చి పంచరంగుల అయస్కాంతాలు విసిరినా తన గుర్తింపును, అస్తిత్వాన్ని నిలుపు కొంటున్నది జమీన్‌రైతు. ఉజ్వలమైన ఈ సుదీర్ఘ చరిత్రను మరింత జాజ్వల్యమానం చేయడానికి ఈ నూతన ప్రయోగం వుపకరిస్తుందని; దీనికి నెల్లూరీయుల నుంచి సహకారం, ప్రోత్సాహం లభిస్తాయని విశ్వసిస్తున్నాము.

జమీన్‌రైతు ఎప్పుడూ మీ అభిమాన పత్రిక; ఇక నుంచి అది మీ స్వంత పత్రిక.

—నెల్లూరు డోలేంద్ర ప్రసాద్
సంపాదకుడు


జంటిల్‌మాన్
హై–టెక్ షర్ట్స్ వారి
ప్రథమ వార్షికోత్సవం
తే 9.11.1996 ది
వార్షికోత్సవ హంగామా
రూ.100లకు కొన్న ప్రతి ఒక్కరికీ
కేవలం రూ.10లకే ఒక షర్ట్ యివ్వబడును.
ఈ అవకాశం కేవలం నవంబరు 9వ తేది మాత్రమే
జంటిల్‌మాన్
హై–టెక్ షర్ట్స్
కె.ఎ.సి. ప్లాజా, ఆర్.ఆర్. స్ట్రీట్, నెల్లూరు



YOUR WAY OUT OF THE COMPUTER LEARING MAZE

CMC Limited -- The Pioneer in Information Technology in India, Offers

CAREER DEVELOPMENT COURSES

| COURSE | DURATION | ELIGIBILITY |
|---|---|---|
| Diploma in Advanced Software Technology | 24 Months | 10 + 2 of Equivalent |
| Diploma in Software Technology | 12 Months | |
| Certificate Course in Data Processing | 06 Months | |
| Certificate in UNIX & C | 06 Months | |
| Certificate in OOPS, ORACLE & MS Windows | 06 Months | 10 + 2 & Knowledge of UNIX & C |

FOR FURTHER DETIALS, PLEASE CONTACT
CMC LIMITED
(A GOVERNMENT OF INDIA ENTERPRISES)
AUTHORISED TRAINING CENTRE
16/1280, Opp. Saibaba Mandir, NELLORE - 524 001, Ph: 29505



కలుషితమైన త్రాగునీరు మీ ఆరోగ్యానికి హానికరం
పరిశుభ్రమైన త్రాగునీటి కోసం వాడండి

Pentapure Water Purification Systems

* ప్రప్రథమంగా నెల్లూరులో అమెరికా వారి విశేష ఉత్పాదన
* త్రాగునీటిలోని Parasite, బ్యాక్టీరియా, వైరస్‌లను నిర్మూలించి, క్లోరిన్, దుర్వాసన మరియు ఇతర కాలుష్యాలను తొలగించి శుభ్రమైన త్రాగునీటిని అందించు ఏకైక ఉత్పాదన.
* Electricity మరియు ప్లంబింగ్ అవసరం లేదు.
* వివిధ మోడల్స్‌లో లభ్యం.

వివరాలకు సంప్రదించండి

INDU ENTERPRISES
16/2961, Jawaharlal Nehru Road,
Near IV Town Police Station,
Nellore, Ph: 27792



పోటీ పరీక్షల శిక్షణలో సాటిలేని సంస్థ
MASTER MINDS
(Opp. Sreerm Chits), Dargamitta, Nellore - 3

నూతన ప్రారంభం

# శ్రీ పెనుశిల చిట్స్ & ఫైనాన్స్ ప్రైవేట్ లిమిటెడ్

తేది: 6.11.1996

సమయం: ఉదయం 10.45 ని.లకు

అనుభవజ్ఞులైన వ్యక్తులచే స్థాపించబడుతున్న మా సంస్థ
ఖాతాదారులకు మెరుగైన సేవలను అందించడమే ధ్యేయంగా పనిచేస్తుందని హామీ ఇస్తున్నాము.

మా సంస్థ అందించబోవు గ్రూపులు :

| నెలసరి వాయిదా | సభ్యులు | నెలలు | చిట్ మొత్తము రూ.లలో |
|---|---|---|---|
| 400/- | 25 | 25 | 10,000/- |
| 500/- | 30 | 30 | 15,000/- |
| 1,000/- | 25 | 25 | 25,000/- |
| 1,000/- | 50 | 50 | 50,000/- |
| 1,250/- | 40 | 40 | 50,000/- |
| 2,000/- | 25 | 25 | 50,000/- |
| 2,000/- | 50 | 50 | 1,00,000/- |
| 2,500/- | 40 | 40 | 1,00,000/- |
| 4,000/- | 25 | 25 | 1,00,000/- |
| 3,000/- | 50 | 50 | 1,50,000/- |
| 4,000/- | 50 | 50 | 2,00,000/- |
| 5,000/- | 50 | 50 | 2,50,000/- |

## మా ప్రత్యేకతలు :

* మా సంస్థలో ప్రతి చిట్ రిజిష్టర్ చేయబడుతుంది.
* మా సంస్థలో చేరబోవు ప్రతి వ్యక్తికి వారు వేయబోవు చిట్ మొత్తమునకు సమాన విలువకు ప్రమాద భీమా సౌకర్యం కల్పించబడుతుంది.
* కార్మిక, కర్షక, ఉద్యోగులు మరియు వ్యాపారస్తులందరి అవసరాలకు అనుకూలంగా వివిధ చిట్ గ్రూపులు నిర్వహించ బడుతాయి.

శ్రీ పెనుశిల చిట్స్ నందు సభ్యత్వం – మీ ప్రగతికి సోపానం
శ్రీ పెనుశిల చిట్స్ నందు చిట్ వేయండి – మీ బంగారు కలలకు సజీవ రూపం కల్పించండి

ఇంకెందుకు ఆలస్యం – ఈ రోజే మా ఆఫీసులో సంప్రదించండి
లేదా
మీకు అందుబాటులో వున్న మా సంస్థ ప్రతినిధిని కలవండి.

.... డైరెక్టర్లు

గమనిక : – మా సంస్థలో కమీషన్ పద్ధతిలో పనిచేయుటకు రెప్రజెంటేటివ్స్ కావలెను. సంప్రదించండి.

# శ్రీ పెనుశిల చిట్స్ & ఫైనాన్స్ ప్రైవేట్ లిమిటెడ్

16/97, రాఘవ సినీ కాంప్లెక్స్ రోడ్, పొగతోట, నెల్లూరు

ఈ దీపావళి మీ జీవితాలలో ఆశలు వెల్గించే దీపాలవెల్లి కావాలి!

అందాల ప్రమిదల్లో ఆనంద జ్యోతులు
చందన చీరలతో అందాల హరివిల్లు

అసలే మీమేను సొగసుల మందారం
చందన చీరలతో మరింత సింగారం

కేవలం చీరలే కాదు –
అద్భుతమైన చుడీదార్లు
మీవారి ఠీవి పెంచే షర్టింగులు
మన్నికైన సూటింగులు
మీ పిల్లలకు ఇంపైన వస్త్రాలు
మీ ఇంటిల్లపాదికీ ఆనందాలు
అందువల్లే
చందన
వస్త్ర ప్రియుల మందిరం



మనసు దోచే డిజైన్లు
మురిపించే రంగులు
మైమరపించే రకాలు
సరసమైన ధరలు
ఎంపికకు ఎన్నెన్నో శ్రేణులు
అందువల్లే
చందన
వస్త్ర ప్రేమికుల స్వర్గం

కంచి సొసైటీ పట్టు చీరలు ; గిరిజ, అపూర్వ, ఐశ్వర్య, ములాయ్ శిల్క్, కోరా, బైకోరా,
కళాంజలి, గద్వాల్, వెంకటగిరి, ఆరణి, ధర్మవరం పట్టు మరియు ఫ్యాన్సీ చీరలు;
పంజాబీ సూట్స్, చుడీదార్స్, డ్రెస్ మెటీరియల్స్ వగైరా వగైరా వస్త్రాలు.

హోల్‌సేల్ ధరకే రిటైల్ అమ్మకం –
చందనలో తప్ప మరెక్కడా అసాధ్యం!

ఈ కూపన్ కత్తిరించి, లో నవంబరు తేది లోపల ఇవ్వండి; డ్రాలో గెలుపొంది, వెయ్యి రూపాయల విలువైన చీర బహుమతిగా పొందండి?

పేరు :
చిరునామా :

వస్త్రప్రేమికుల స్వర్గం
చందన®
శారీ మందిర్
లేడీస్ & జెంట్స్ క్లాత్ షోరూం
పినాకినీ సూపర్ మార్కెట్ - ఓ.టి. రోడ్
నెల్లూరు

